తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
29 జూన్ 2024
పేజీలు : 08
Follow :

## నూతన టెక్నాలజీతో గోదావరి నది కరకట్ట నిర్మాణం

- రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క
- రామన్న గూడెం, మంగపేట కరకట్ట పరిశీలన..
- నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం..

**ములుగు ప్రతినిధి, జూన్ 28(జనంసాక్షి) :** నూతన టెక్నాలజీతో గోదావరి నది కరకట్ట నిర్మాణం జరగబోతున్నదని, శాశ్వత ప్రాతిపదికన నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ఏటూరు నాగారం ఐటిడిఏ కార్యాలయంలో రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ పి శ్రీజ లతో కలిసి నీటిపారుదల శాఖ అధికారులతో గోదావరి నది కరకట్ట నిర్మాణ పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కరకట్ట జాప్యం జరిగిందని ఎగువ రాష్ట్రాల్లో కురిసిన వర్షాలకు వరద ప్రభావానికి కరకట్టకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా అధునాతన నూతన టెక్నాలజీతో జియో ట్యూబ్స్ టెక్నాలజీ తో డిజైన్లు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా కరకట్టకు తాత్కాలిక పనులు చేసిన వర్షాకాలం లో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉండేది కానీ నూతన టెక్నాలజీ తో శాశ్వత ప్రాతిపదికన కరకట్ట నిర్మాణం జరుగుతుందని తెలిపారు. రామన్నగూడెం, మంగపేట కరకట్ట ను పరిశీలించి గ్రామాలు ముంపుకు గురి కాకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా తుప్పు పట్టిన షట్టర్లను మరమ్మత్తు పనులు మిగతా 2లో..

## వంగరలో పీవీ జయంతి వేడుకలు

- హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**భీమదేవరపల్లి, జూన్ 28 (జనంసాక్షి) :** భీమదేవరపల్లి మండలం పీవీ నరసింహారావు స్వగ్రామం వంగరలో పీవీ నరసింహారావు 103వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవాణా బీసీ, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. వంగర గ్రామంలో పీవీ నర్సింహారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ,ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ మాజీ ఎంపీ రాజయ్య ,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న. హాజరయ్యారు. అనంతరం పీవీ నరసింహారావు నివాసానికి వెళ్లి అక్కడ పీవీ నరసింహారావు విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి నివాసంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ పివి నరసింహారావు జీవితం నుంచి మౌనమని అని పదాన్ని సేకరిస్తూ ఉన్నాను పీవీ నరసింహారావు గురించి ఒక ప్రజాప్రతినిధిగా మాట్లాడడానికి అవకాశం కల్పించినటువంటి పీవీ నరసింహారావు కుటుంబానికి ఈ గ్రామ ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాష్ట్ర ఫైనాన్స్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ పీవీ నరసింహారావు ఈ భారతదేశానికి గొప్ప నాయకత్వం అందించి చెరగని ముద్ర వేసినటువంటి గొప్ప నాయకుడని గుర్తు చేశారు ఆయన గురించి ఎన్ని చెప్పినా తక్కువని అన్నారు చరిత్ర 14 భాషలు అంత గొప్ప నాయకుడు భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలంగా ఉంచాలని ప్రజల చేత ప్రజల కొరకు ప్రజల ప్రజాస్వామ్యం పూర్తి నమ్మకం ఉంచిందో ఆ పార్టీలో ఉండి పీవీ నరసింహారావు ఆర్థిక పరిస్థితి అల్లా కల్లోలం అవుతున్నప్పుడు ప్రపంచ దేశంలో ఒక అగ్రగముగా తీర్చిన గొప్ప మేధా శక్తి ప్రజాస్వామ్యాన్ని పరి రక్షించాలి ఈ దేశానికి గట్టి నాయకత్వం అందించిన పి.వి నరసింహారావు అని అన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మన అందరికీ ఆదర్శప్రాయుడు పీవీ నరసింహారావు అని, వారి జీవిత చరిత్ర మార్గ దర్శకత్వం అని అన్నారు. వంగర లో పుట్టి పరిజ్ఞానంలో భారతదేశంలోనే కాదు ప్రపంచలోనే పీవీ నర్సింహారావు ను మించిన వారు లేరన్నారు. పీవీ నరసింహారావు జయంతి వేడుకల్లో అయన ఇంట్లో పాల్గొనే అవకాశం కలిగింది అన్నారు. వంగర ప్రాంత సమస్యలకు వేదిక ఉంటుందని హైదరాబాద్ లో జరిగే కార్యక్రమం కాకుండా ఇక్కడ పాల్గొన్నానని తెలిపారు. వంగర ప్రాంతానికి గతంలో ప్రకటించిన అంశాలు పై స్థానిక శాసన సభ్యులు గా శ్రద్ధ వహిస్తానని తెలిపారు. పీవీ వాటర్ ప్లాంట్, మిగతా 2లో..

## బాసర ఆలయంలో లడ్డు, పులిహోరల విక్రయాల్లో గోల్‌మాల్

- రెడ్ హ్యాండ్ గా పట్టుకున్న గ్రామస్తులు



**భైంసా, జూన్ 28 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో పనిచేస్తున్న సిబ్బంది లడ్డు,పులిహోరలు స్టోర్ నుండి రిజిస్టర్లు తక్కువ ఎంట్రీ చేసి ఎక్కువ పులిహోర ప్యాకెట్లను తీసుకువచ్చి టికెట్ కౌంటర్లలో అమ్ముతున్న ఘటన వెలుగులోకి వచ్చింది.. ఈ విషయం గ్రామస్తులకు తెలియడంతో ఆలయ ఈవో దృష్టికి తీసుకెళ్లి ఈవో. విజయ రామారావు ముందరే పులిహోర ప్యాకెట్లను లెక్కించారు... రిజిస్టర్ లో ఉన్న దానికంటే అదనంగా 250 ప్యాకెట్లు ఉండడంతో కాంగు తిన్నారు.. అలాగే టికెట్లు కూడా రీసైక్లింగ్ అయితున్నాయని గుర్తించడంతో ఈవో చింపని టికెట్లను పట్టుకున్నారు.

### బయటపడ్డ ఉద్యోగి నిర్వాహకం

అమ్మవారి ఆలయంలో విధులు నిర్వహించే ఉద్యోగుల బండారం బట్టబయలైంది. భక్తులకు ఇచ్చే అమ్మవారి లడ్డు, పులిహోర ను అతి పవిత్రంగా భావించే ప్రసాదాల విక్రయాల్లో సంబంధిత అధికారులు అవినీతికి పాల్పడ్డారు. 100 గ్రాముల లడ్డు 25 రూపాయలు కాగా పులిహోర 20 రూపాయలు ఇందులో పులిహోరలో తయారీ కేంద్రం నుండి ఒక ట్రే లో 100 వరకు పులిహోర ప్యాకెట్లను తీసుకెళ్లాలి. అలాకాకుండా సిబ్బంది అదనంగా మరో ట్రే లలో 250 ప్యాకెట్లను విక్రయ కౌంటర్ కు తీసుకువెళుతుండగా రెడ్ హ్యాండుగా స్థానికులతో పాటు ఆలయ ఈవో. విజయ రామారావు పట్టుకున్నారు. దీంతో ఇవే కాకుండా అభిషేకం లడ్డులలో కూడా అవినీతి ఉంటుందని పలువురు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా ఈవో మరింత ఎంక్వయిరీ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని స్థానికులు,భక్తులు కోరుతున్నారు.

## సింగరేణి ప్రాంతంలో బొగ్గు బ్లాక్‌లను వేలం వేయొద్దు..

- బొగ్గు బ్లాక్ లను సింగరేణికే అప్పగించాలి..
- సీపీఎం నాయకుల డిమాండ్..
- భూపాలపల్లిలో నిరసన, ధర్నా..




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** సింగరేణి ప్రాంతంలో బొగ్గు బ్లాక్ లను వేలం వేయొద్దని, బొగ్గు బ్లాక్ లను సింగరేణికే అప్పగించాలని డిమాండ్ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, గుర్రం దేవేందర్, ఆతుకూరి శ్రీకాంత్ లు మాట్లాడుతూ బొగ్గు బావుల ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, సింగరేణికే బొగ్గు బావులను కేటాయించాలని, సింగరేణి ప్రాంతంలో బొగ్గు బ్లాక్ లను వేలం వేయరాదని, బొగ్గు బావులను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టడాన్ని ఆపాలని, సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, సింగరేణి కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మోడీ సర్కారు దేశవ్యాప్తంగా బొగ్గు రంగంలో ఉన్న 67 బొగ్గు బ్లాకులను వేలంపాట ద్వారా కార్పొరేట్ శక్తులకు అప్పగించడం కోసమే వేలం పాటలు వేస్తుందని, అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలోని మందమర్రి ఏరియాలో ఉన్న శ్రావణ్ పెల్లి కార్పొరేట్ శక్తులకు ఇవ్వడానికి వేలం వేసిందని ఆరోపించారు. ఆ వేలం పాటను వెంటనే నిలుపుదల చేయాలని, సింగరేణికి బొగ్గు బ్లాక్ లను అప్పగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రము నుండి బొగ్గు శాఖ మంత్రిగా ఉన్నటువంటి కిషన్ రెడ్డి సింగరేణి రక్షణ కోసం అనేక దఫాలుగా సింగరేణి ప్రాంతంలో పాదయాత్రలు చేసిన సందర్భాలు ఉన్నాయి. బొగ్గు శాఖ మంత్రి కాగానే బొగ్గు రంగంలో ఉండే బ్లాకులను ప్రైవేటు చేయడానికి కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి, వేలం పాటలు పెట్టడం అనేది అత్యంత దుర్మార్గమైనటువంటి చర్య అని వారన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు బందు సాయిలు మాట్లాడుతూ కిషన్ రెడ్డి పర్యటనలో మిగతా 2లో..

# నేషనల్ హెల్త్ మిషన్ ఆరోగ్య కార్యక్రమాలపై సమావేశం

**ములుగు బ్యూరో,జూన్28(జనం సాక్షి):** ములుగు జిల్లా ప్రభుత్వ హాస్పటల్ సమావేశ మందిరంలోములుగు జిల్లా మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు మరియు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కి డాక్టర్ అప్పయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ సీనియర్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ మెడోజు ,నేషనల్ హెల్త్ మిషన్ నుండి అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు వాటిని అమలుపరచు దానిని గూర్చి వైద్యాధికారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ప్రతి ఆరోగ్య కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సేవలను, జిల్లా ఆసుపత్రి, ఏరియా హాస్పిటల్, సామాజిక ఆరోగ్య కేంద్రము, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము, ఆయుష్మాన్ ఆరోగ్య యొక్క సేవలు వినియోగించుకునే విధంగా సేవలు



అందించాలని విజ్ఞప్తి చేశారు. వైద్యాధికారులు సమయపాలన పాటించాలని తెలిపారు.ప్రతి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కలిగి ఉండాలని, వాటికి సంబంధించిన ప్రోటోకాల్ పాటించాలని తెలిపారు. ములుగు జిల్లాలో మాతృ మరణాల సంఖ్య తగ్గించినందుకు వైద్య సిబ్బందిని కొనియాడారు. సంక్షేమం కోసము యోగా,మెడిటేషన్ లాంటివి సేవలు కల్పించాలని,క్లిష్టతరమైన కేసులను హయ్యర్ హాస్పిటల్ కి పంపించాలని, ఇవి పాటించాలని ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ జిల్లాలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలుపరిచేందుకు వైద్యాధికారులు,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, వైద్య సిబ్బంది అందరూ తమ వంతుగా కృషి చేయాలని, జిల్లాను ముందు వరసలో ఉంచాలని, త్యాగనిరతితో పని చేయాలని విజ్ఞప్తి చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చల్లా మధుసూదన్ మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి అనురాధ మెడోజీ డాక్టర్ ఇచ్చిన సలహాలు సూచనలు తప్పక జిల్లా లో అమలు పరుస్తామని,రాబోవు రోజులలో జిల్లాలో మరింతగా సేవలు పెంపొందిస్తామని ,జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలులో జిల్లాలో ప్రగతి పథంలోకి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రవీందర్,డాక్టర్ పవన్ ,డాక్టర్ శ్రీకాంత్,డాక్టర్ రణధీర్,డెమో తిరుపతయ్య ములుగు జిల్లా మరియు భూపాలపల్లి జిల్లా నుండి వైద్యాధికారులు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ హాజరైనారు.

## చిడెం సాయి ప్రకాష్‌కు ఘనంగా సన్మానం



**నూగూర్ వెంకటాపురం, జూన్ 28 (జనంసాక్షి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని చే యూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చిడెం సాయి ప్రకాష్ ను తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు దనసరి సీతక్క ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జిల్లా లో ఎన్నో రక్త దాన శిబిరాలు పెట్టి ఎంతో మందికి రక్తం అందించినందుకు అభినందనలు తెలిపారు. ఇంకా మరెన్నో కార్యక్రమాలు చేయాలని కోరుతూ ఇటీవల భద్రాద్రి జిల్లా లో రెండు అవార్డ్స్ వచ్చినందుకు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ ని ఘనంగా సత్కారం జరిగింది. ఈకార్యక్రమంలో ఏటూరునాగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిటమట రఘు, మైనారిటీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ ఖాన్, ములుగు జిల్లా పార్టీ యూత్ కార్యదర్శి మహమ్మద్ గౌస్ పాల్గొన్నారు.

## కంటైనర్ బోల్తాపడి ఐదు ఎద్దులు మృతి

**నెరడిగొండ జూన్ 28 (జనంసాక్షి) :** అక్రమంగా ఎద్దులను తరలిస్తున్న లారీ కంటైనర్ లో మండలంలోని కుప్టీ ఘాట్ వద్ద బోల్తాపడి 5ఎద్దులు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రోజున ఆదిలాబాద్ మార్కెట్ లో 20ఎద్దులను కొనుగోలు చేసి కంటైనర్ లో ఎద్దులను తాడుతో కట్టి అందులో బలవంతంగా కుక్కేసి హైదరాబాద్ కు తరలిస్తుండగా నెరడిగొండ సమీపంలోని కుప్టీ ఘాట్ వద్ద లారీ బోల్తాపడింది.అందులో ఉన్న 5 ఎద్దులు చనిపోయాయి,సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని లారీ డ్రైవర్ తోపాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

## వంగరలో పీవీ జయంతి వేడుకలు

రోడ్లు ఇతర ఏ సమస్యలు ఉన్న పరిష్కరిస్తానని తెలిపారు. రాజకీయ నాయకు డికి ప్రేమ ,పరిపాలన కి సంబంధించి కటువు గా ఉండాలని, ఇందిరా గాంధీ పీవీ నరసిం హారావు సలహాలు తీసుకునే వారు.. అని తెలిపారు. తన రాజకీయ గురువు చొక్కారావు ని చొక్కన్న అని పీవీని పిలిచే వారు.. ఓపిక గా విని సమస్య పరిష్కారం చేసే వారి దగ్గర శిష్యరికం చేసిన ఎన్నికలప్పుడు ఒక మాట చెప్పిన హుస్నాబాద్ నిర్లక్ష్యానికి గురైందన్నారు. హుస్నాబాద్ అంటే గౌరవం పెంచుతానని, ఆ దిశగా చేస్తానన్నారు. సోనియా గాంధీ,మీరా కుమార్ గారు, సుష్మా స్వరాజ్, అందరం కలిసి తెలంగాణ ఏర్పాటు చేసుకున్నామని, పీవీ నరసింహారావు ని స్ఫూర్తిగా వారి ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకుపోయి అందరం కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీవీ మధురమోహన్ ఆర్డీవో ఏసిపి తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, ఉప తహసిల్దార్ సూర్య, ఎంపీడీవో వీరేశం, ఆర్ ఐ నరసింహ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సహకార సంఘం షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన మంత్రి సీతక్క

**మంగపేట జూన్ 28(జనంసాక్షి) :** మండల కేంద్రంలో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో సుమారు1 కోటి 50 లక్షల నాబార్డ్ నిధులతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ భవనాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శుక్రవారం ప్రారంభించారు.అనంతరం కార్యాలయ ఆవరణలో సొసైటీ చైర్మన్ తోట రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం నాటి కాంగ్రెస్ సమయంలో ఒకేసారి లక్ష రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ దన్నారు.అదే విధంగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆగస్టు 15 లోపు 2 లక్షల రుణమాఫీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసినప్పటికీ 2 లక్షల రుణమాఫీ విషయంలో ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రంలోని రైతాంగానికి ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేసేందుకు సిద్ధంగా ఉందని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఏటూరునాగారం ప్రాజెక్టు చిత్రా మిశ్రా,అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ ,



ఏఎస్పి మహేష్ గీతే బాబా సాహెబ్, ఏటూరునాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ అనుముల శ్రీనివాస్,మంగపేట స్థానిక ఎస్సై టివిఆర్ సూరి అలాగే టిఎస్ కాబ్ రాష్ట్ర చైర్మన్ మార్నేని రవీందర్ రావు, సీఈవో వజీర్ సుల్తాన్,డీసీవో సర్దార్ సింగ్, నోడల్ అధికారి హరిత, ములుగు బ్యాంక్ మేనేజర్ సంపత్, జిల్లా సహకార డైరెక్టర్లు మాదుగుల రమేష్,యర్రబెల్లి గోపాల్ రావు, జిల్లాలోని మండలాల చైర్మన్లు కూనూరు అశోక్, పులి సంపత్,ఎల్లారెడ్డి, బొక్క సత్తిరెడ్డి, సీఈవో షామీర్, జగన్నాథరావు, సహకార సంఘం పాలక మండలి సభ్యులు,మండల అధికారులు తహసీల్దార్ బైరి వీరాస్వామి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన టెక్నాలజీతో గోదావరి నది కరకట్ట నిర్మాణం

చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ ఏటూరునాగారం ఏఎస్పీ మహేష్ బాబా గీతే, నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రాంతంలో బొగ్గు బ్లాక్‌లను వేలం వేయొద్దు..

బొగ్గు గని కార్మికులకు అనేక రకాల వాగ్దానాలు చేయడం జరిగిందని, ఏ ఒక్కటి కూడా ఇప్పటిదాకా అమలు చేసినటువంటి చరిత్ర లేదన్నారు. మారు పేర్లు మారుస్తామని, సొంతింటి కల నెరవేరుస్తామని, ఇన్కమ్ టాక్స్ రద్దు చేస్తామని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని చేసిన అనేక రకాల వాగ్దానాలను గుర్తు చేశారు. అవి నెరవేర్చక పోగా బొగ్గు శాఖ మంత్రిగానే 67 బొగ్గు బ్లాకులను ప్రైవేటు వాళ్లకు అప్పగించే ప్రయత్నం చేయటం అనేది అత్యంత దుర్మార్గమైన చర్య అని చెప్పారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్ ల ప్రైవేటీకరణ నిలిపివేసి, బొగ్గు బ్లాక్ లను సింగరేణికి అప్పగించాలని డిమాండ్ చేశారు. సింగరేణి మీద ఆధారపడి అనేక కుటుం బాలు బతుకుతున్నాయని.శిరుల వేణి సింగ రేణిని రక్షించుకుందాం, సింగరేణి రక్షణ కోసం సమర శీల పోరాటాలు చేద్దామని, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి, బొగ్గు బ్లాకుల ప్రైవేటీ కరణను ఆపేలా చేద్దామ ని, అన్ని కార్మిక సంఘాలను ఐక్యం చేద్దామన్నారు. ప్రజలు ప్రజాసామిక వాదులు, విద్యార్థులు, యువజనులు, మేధావులు, మహిళలు, సకల జనులు మోడీ ప్రభుత్వ విధానాల్ని, బొగ్గు రంగం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కుమ్మరి రాజు, ఆకుదారి రమేష్, నూనెటి నరేష్, ఆతుకూరి శ్రీధర్, సిహెచ్ రవికుమార్, ప్రభాకర్, బాపు, సాంబయ్య, ప్రభాకర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వంగాల లక్ష్మి, ఎన్ పి ఆర్ డి నాయకులు గడప శేఖర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మామిడి చెట్టుకు ఉరేసుకుని రైతు ఆత్మహత్య



**కడెం, జూన్ 28 (జనంసాక్షి) :** కడెం మండలంలోని సారంగాపూర్ గ్రామానికి చెందిన పసుపుల నర్సయ్య (47) వ్యవసాయం చేసుకుంటూ బ్రతికేవాడు, నరసయ్య,భార్య నాగవ్వకి దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కలరు.గత కొన్ని రోజులుగా నరసయ్యకి అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు సహకరించ లేకపోవడంతో.. మనస్థాపానికి గురైన నరసయ్య శుక్రవారం రోజు ఉదయం పది గంటల సమయంలో గ్రామ శివారులో గల మామిడి చెట్టుకు తాడుతో ఉరివేసుకొని చనిపోయానాడు అని మృతుడి భార్య నాగవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఏ సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకురండి..

● రాష్ట్ర మంత్రి కొండ సురేఖ



**వరంగల్ ఈస్ట్, జూన్ 28 (జనం సాక్షి) :** హన్మకొండ రాంనగర్ లోని తమ నివాసంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలు మంత్రిని కలిసి తమ సమస్యలను పరిష్కరిం చాల్సిందిగా విజ్ఞప్తులు చేశారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటలకు వరకు మంత్రి ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంతవరకు సమస్యలను ఫోన్ లోనే పరిష్కరించారు. పలు సమస్యల పై అధికారులకు సూచనలు చేశారు. ప్రజలు ఏ సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని మంత్రి సురేఖ మరోమారు ప్రజలకు స్పష్టం చేశారు.

**మూగ జంటతో మంత్రి సంభాషణ**

తమ సమస్యను పరిష్కరించాలంటూ వచ్చిన ఓ మూగ జంటతో మంత్రి సురేఖ వ్యవహరించిన తీరు సున్నితమైన తన హృదయాన్ని ఆవిష్కరించింది. చేతి సైగలతో (సంకేతాలతో) తమ సమస్యను వివరించిన వారికి, మంత్రి సురేఖ సంకేత భాషలోనే సమాధానమిస్తూ వారికి ఊరట కలిగించారు. వారి సమస్యను పరిష్కరిస్తానంటూ భరోసానిచ్చారు.

# వరదల వల్ల ప్రజలకు నష్టం వాటిల్లకుండా చర్యలు

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ బ్యూరో, జూన్27 (జనంసాక్షి) :** వర్షాకాలం నేపథ్యంలో భారీ వర్షాలు, వరదల వలన ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భారీ వర్షాలు, వరదల వలన ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చేపట్టవలసిన ముందస్తు చర్యలపై జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఆమె సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదల వలన జిల్లా లోని పట్టణ , గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి ఆస్తి , ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరదలు సంభవించినప్పుడు స్వర్ణ, కడెం, గడ్డెన్నవాగు ప్రాజెక్టులు, అలాగే గోదావరి పరివాహక లోతట్టు ప్రాంతాల గ్రామాలకు ముందస్తు సమాచారం అందించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అప్రమత్తం చేయాలని సూచించారు. పట్టణంలోని జి ఎన్ ఆర్ కాలనీ లో గత వరదల వలన జరిగిన నష్టం పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. డిసాస్టర్ మేనేజ్మెంట్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. దోమల వలన సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో శానిటేషన్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలన్నారు. రహదారులు, వీధులలో వర్షపు నీరు నిలవకుండా వెంట వెంటనే తొలగించి ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. దోమల వ్యాప్తి నియంత్రించేందుకు ఫాగింగ్ ప్రక్రియను నిరంతరం చేపట్టాలన్నారు. పంచాయితీ రాజ్, మునిసిపల్ యాక్ట్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదల వలన ఎలాంటి నష్టం వాటిల్లకుండా నియంత్రించేందుకు పోలీస్ శాఖ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఏవైనా సంఘటనలు జరిగినప్పుడు వెంటనే సమాచారాన్ని పోలీస్ వారికి అందించాలన్నారు. ఎలాంటి ఘటనలు సంభవించకుండా రెవిన్యూ, పోలీస్, విద్యుత్, అటవీ, పంచాయితీ, మునిసిపాలిటీ శాఖల సమన్వయముతో చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం నీటి పారుదల శాఖాధికారులు జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల సమాచారాన్ని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రెవిన్యూ అధికారులతో సమీక్షిస్తూ ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటివరకు మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులు పరిష్కరించినవి, ఇంకా పరిష్కారం కానీ వాటిపై తహసీలుదార్లతో చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అటవీ శాఖాధికారి ప్రసాద్, డిఆర్వో భుజంగరావు, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎం పీ డీ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## రేయాన్స్ బెల్ట్ ఫ్యాక్టరీని సందర్శించిన మంత్రి సీతక్క



**మంగపేట జూన్ 28(జనంసాక్షి) :** మండలంలోని కమలాపురం గ్రామంలో మూతపడిన రేయాన్స్ బిల్ట్ ఫ్యాక్టరీని శుక్రవారం మంత్రి సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ త్వరలోనే కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీ పున ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని, ఫిన్ క్వెస్ట్ సంస్థ ద్వారా బిల్ట్ ఫ్యాక్టరీలోని పాత యంత్రాలు, పాత సామాను తొలగింపు పనులు జరుగుతున్నాయని ,పాత మిషనరీ తొలగింపు విషయంలో జాప్యం చేయకుండా చూడాలని ఫిన్ క్వెస్ట్ సంస్థ ,ప్రతినిధులకు సూచించారు. త్వరలో బిల్ట్ ఫ్యాక్టరీని పున ప్రారంభం చేసేందుకు ప్రత్యేకంగా ఐటీ శాఖ మంత్రి తో చర్చించడం జరిగిందని, ప్రారంభించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. దీని ద్వారా స్థానిక యువతకు ,ఉపాధి అవకాశాలు లభిస్తాయని, మహిళలకు జీవనోపాధి దొరుకుతుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా, జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ ,ఏటూరు నాగారం ఏఎస్పి మహేష్ గీతే బాబాసాహెబ్, ఏటూరు నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ అనుముల శ్రీనివాస్ ,మంగపేట స్థానిక ఎస్సై టివిఆర్ సూరి,మంగపేట స్థానిక తహసిల్దార్ బైరి వీరస్వామి, తదితరులు పరిశీలించారు.

## దారిదోపిడీ ముఠా అరెస్టు




**ములుగు బ్యూరో, జూన్28(జనం సాక్షి):** ములుగు జిల్లా వాజేడు మండలం లోని ప్రగళ్లపల్లి గ్రామ శివారులో లారీలను ఆపి వారికి కత్తి చూపించి బెదిరించి వారి ప్రాణాలకు హాని కలిగించే విధంగా దాడి చేసి లారీ డ్రైవర్ వద్ద నుండి డబ్బులు రూపాయలు 3000/- బలవంతంగా వసూలు చేసినట్టు బాధితుడు ఫిర్యాదు చేయగా ములుగు పోలీస్ వారు అనతి కాలంలో లోనే అట్టివారిని అరెస్ట్ చేయడం జరిగిందనీ పోలీసు అధికారులు తెలిపారు.

## ఆర్మీ జవాన్ కు ఘన నివాళి



**బేల, జూన్ 28 (జనం సాక్షి) :** జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదులతో పోరాడి వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ బిజేందర్ కుమార్ శర్మ వర్ధంతిని మండల కేంద్రంలోని బజరంగ్ హోటల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎస్సై రాధిక, వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రాధేశామ్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

- అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- రోగులకు మెరుగైన వైద్యం అందించాలి
- కలెక్టర్ రాహుల్ శర్మ



**చిట్యాల/మొగుళ్లపల్లి జూన్ 28 (జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాల లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చిట్యాల, మొగుళ్లపల్లి మండలాలలో విస్తృతంగా పర్యటించారు. ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న మరమ్మతు పనులను, ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు, అంగన్వాడి టీచర్లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ముందుగా చిట్యాల మండలం జడల్ పేట, గాంధీనగర్, భీష్మనగర్ లోని ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. రామచంద్రపూర్ గ్రామంలో అంగన్వాడీ టీచర్లకు జరుగుతున్న శిక్షణ తరగతులను పరిశీలించిన అనంతరం చిట్యాల మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సేవలకు వచ్చిన వారిని వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి మొగుళ్లపల్లి మండలంలోని అరేపల్లి ప్రాథమిక పాఠశాల, ఇస్సిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో జరుగుతున్న మౌలిక సదుపాయాలు కల్పన పనులను పరిశీలించి విద్యార్థులతో కొద్ది సేపు ముచ్చటించారు. భవిష్యత్ లో ఏమి అవుతారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చెప్పిన సమాధానంపై ఆయన మాట్లాడుతూ బాగా చదువుకోవడం వల్ల మీరు చెప్పిన విధంగా వైద్యులుగా, పోలీసులుగా, సాఫ్ట్వేర్ ఇంజినీర్స్ తదితర స్థాయికి చేరుకుంటారని మంచిగా చదవాలని సూచించారు. అనంతరం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పాఠశాలలో మౌలిక వసతులు కల్పనతో పాటు పాఠశాలలను ఆహ్లాదకరంగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. చిట్యాల మండలం లో 25 పాఠశాలలను, మొగుళ్ళ పల్లి మండలం లో 22 పాఠశాలలో మరమ్మత్తు పనులు జరుగుతున్నాయని, కొన్ని పాఠశాలలో మరమ్మత్తు పనులు పూర్తయ్యాయని వాటికి వెంటనే పెయింటింగ్ పనులు చేయించాలని అన్నారు. పనులు పురోగతిలో ఉన్న పాఠశాలలో వేగం పెంచాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల నుండే ఆరోగ్యవంతమైన పిల్లలు తయారు కావాలని అన్నారు. పిల్లలకు మేదా శక్తి పెంపొందించడానికి అంగన్వాడీ లలో జులై నెల నుండి పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెడుతున్నామని తెలిపారు. అంగన్వాడీ లలో పిల్లలకు ఏకరూప దుస్తులు ఆగస్టు 15 వరకు అందించడం జరుగుతుందని తెలిపారు. బాల్యం నుండి పిల్లలకు విద్యపై మక్కువ రావాలని, అందుకు అవగాహన కల్పించబో తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ లలో టీచర్లను 17 గ్రూపులుగా ఏర్పాటు చేసి ప్రత్యేక శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తద్వారా టీచర్లు పిల్లలకు పుస్తకాలపై అవగాహన కల్పించాలని సూచించారు. చిట్యాల మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్ వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై రోగులకు అవగాహన కల్పించాలని, సీజనల్ వ్యాధులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. తల్లికి కడుపు కోతను తగ్గించేందుకు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని అందుకు గర్భ నిర్ధారణ జరిగిన నాటి నుండే నిరంతర క్రమం తప్పక వైద్య సేవలు అందించాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాల పిల్లలతో జన్మదిన వేడుకలు

- పేద పిల్లలకు స్టేషనరీ పంపిణీచేసిన అశోక్



**కొత్తగూడ జూన్ 28 (జనంసాక్షి) :** జన్మదిన వేడుకలు తల్లిదండ్రులు, స్నేహితులు,కుటుంబ సభ్యుల మధ్య జరుపుకోవడం మనం చూస్తూ ఉన్నాం...కానీ అశోక్ మాత్రం ప్రభుత్వ పాఠశాలలో ఉన్న పేద పిల్లల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవాలని చిన్న వయసులో గొప్పగా ఆలోచన చేయడం విశేషం...మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లోని రామన్నగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బానోత్ సుగుణ కిషన్ దంపతుల కుమారుడు అశోక్ లాడాయిగడ్డ ప్రభుత్వ పాఠశాలలో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.తన పుట్టినరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్,వాటర్ బాటిల్,పెన్నులు,పెన్సిల్ లు పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా బానోత్ అశోక్ నాయక్ మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా వృధాగా డబ్బులు ఖర్చు చేసే బదులు పేద పిల్లలు చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాల పిల్లలకు పంపిణీ చేయడం చాలా ఆనందాన్ని కలిగించిందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించడంలో మనం సైతం భాగస్వాములు కావాలని కోరడం జరిగింది.

## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మార్వో మొహియొద్దీన్

**చిట్యాల జూన్ 28 (జనంసాక్షి) :** తాసిల్దార్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఎమ్మార్వో ఎండి ఖాజా మొహియుద్దీన్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశానుసారం మండల పరిధిలో ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం గంటలు 10- 30 నిమిషాలకు నిర్వహించబడును. మండల ప్రజలు ఈ అవకాశం వినియోగించుకొని భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మార్వో ఖాజా మొహియుద్దిన్ తెలిపారు.

## సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన వెస్ట్ జోన్ నూతన డీసీపీ



**వరంగల్ ఈస్ట్, జూన్ 28 (జనం సాక్షి)** ఇటీవల వరంగల్ పోలీస్ కమిషనరేట్ వెస్ట్ జోన్ నూతన డీసీపీగా బాధ్యతలు చెపట్టిన రాజ మహేంద్ర నాయక్ శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మార్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. ఈ సందర్బంగా ఇరువురుఅధికారులు వెస్ట్ జోన్ పరిధిలో శాంతి భద్రతలు ఇతర విష యాలపై చర్చించుకున్నారు.

## బీజేవైఎం జనగామ జిల్లా ఉపాధ్యక్షులుగా

### మంచాల రాజశేఖర్



**బచ్చన్నపేట జూన్ 28 ( జనం సాక్షి)**బీజేవైఎం జనగామ జిల్లా ఉపాధ్యక్షుడిగా బచ్చన్నపేట పట్టణానికి చెందిన మంచాల రాజశేఖర్ ఎన్నికైనట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి. బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి నియామక పత్రాన్ని అందించినట్లు మంచాల రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నా మీద నమ్మకంతో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు బిజెపి జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి. జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి గార్లకు మరియు బచ్చన్నపేట మండల అధ్యక్షుడు. మండల నాయకులు. ధన్యవాదాలు తెలిపారు

## వాస్విక్ ఫౌండేషన్ సేవలను అభినందించిన


### కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ



**బచ్చన్నపేట జూన్ 28 ( జనం సాక్షి)** రాష్ట్రవ్యాప్తంగా వాస్విక్ ఫౌండేషన్ చేస్తున్నటువంటి సేవలను కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ ఘట్కారికి వివ రించగా ఫౌండేషన్ సేవలను అభినం దించారని వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ తెలిపారు . శుక్రవారం మంత్రి నితిన్ గడ్కరీ నివాసంలో ప్రత్యేకంగా వెళ్లి కలిసి శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింద న్నారు .అనంతరం వాస్విక్ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న పలు సేవ కార్యక్రమాలు ఫౌండేషన్ కి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ వారి అవార్డు వచ్చిన విషయాన్ని గుర్తుచేస్తూ మంత్రి అభిన ందించారని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి,రాజకీయ అంశాలపై కొద్దిసేపు కూలంకుషంగా చర్చించినట్లు ఫౌండేషన్ చేస్తున్నటువంటి సేవలకు తన సహా య సహకారాలు ఎప్పుడూ ఉంటాయని మంత్రి అన్నారని తెలిపారు

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ బ్యూరో, జూన్28,జనంసాక్షి,,** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని శాంతినగర్, అస్రా కాలనీలో శుక్రవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ,మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పర్యటించారు. దోమలు వృద్ధి చెందకుండా మురుగు కాలువల్లో ఆయిల్ బాల్స్ వేశారు. ప్రతీ శుక్రవారం డ్రై డే ను పాటించాలని, డెంగ్యూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలలో పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ కవర్లు, వాడిన టీ కప్పులు, ఇతర నీటి నిలువలు గల పాత్రలను ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. ఇండ్లలో వాడే కూలర్స్, ఫ్రిజ్, ఏసీలలో నీరు నిల్వ లేకుండా శుభ్రపరచుకొనాలని అన్నారు. అనారోగ్యానికి గురైతే వెంటనే ఆసుపత్రిలో వైద్య చికిత్స తీసుకోవాలని కోరారు. ఇందులో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ ,సానిటరీ ఇన్స్పెక్టర్ దేవిదాస్ ,స్థానిక కౌన్సిలర్ అన్వర్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ సిటీగా హనుమకొండ



### క్రీడాశాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్

**వరంగల్ బ్యూరో, జూన్ 28 (జనం సాక్షి)** స్వల్ప వ్యవధిలోనే గణనీయమైన ప్రగతిని సాధిస్తూ హనుమకొండ స్పోర్ట్స్ సిటీగా మారుతోందని తెలంగాణ రాష్ట్ర క్రీడలు యువజన పర్యాటకశాఖ ముఖ్య కార్యదర్శి ఎ. వాణి ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న అభివృద్ధితోపాటు క్రీడా పాఠశాల ఎంపికలను పర్యవేక్షించారు. తొలత స్టేడియంలోని అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ ను పరిశీలించారు. 'కుడా' ఆధ్వర్యంలో గ్రాస్ నిర్మాణంతోపాటునగర మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో ట్రాక్ మధ్యలో నూతనంగా రెజ్లింగ్ హాల్ నిర్మిస్తుండడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. శిథిలావస్థలో ఉన్న బాలికల వసతి గృహాన్ని ఆమె పరిశీలించారు. కొత్త భవన నిర్మాణం ప్రారంభమయ్యేలా చొరవ తీసుకోవాలని డివై ఎస్ ఓ అశోక్ కోరారు. నాటి కమిషనర్ నేటి హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు డివైఎస్ ఓ వివరించారు. అనంతరం స్టేడియంలో నిర్వహిస్తున్న క్రీడా పాఠశాల ఎంపికల నిర్వహణ తీరును పరిశీలించారు. దీనిలో భాగంగా 800 మీటర్ల పరుగు పందెంను ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఎంపికల్లో పాల్గొన్న విద్యార్థులతో ఆమె ముచ్చటించారు. మెరుగైన ప్రతిభ కనబరిచి ఎక్కువ మంది విద్యార్థులు క్రీడా పాఠశాలలకు ఎంపికవాలన్నారు. తదనంతరం బస్టాండ్ సమీపంలో ఉన్న యువజన శాఖ నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ కేంద్రంలో శిక్షణ పొందుతున్న కంప్యూటర్ , టైలరింగ్ శిక్షణార్థులతో శిక్షణ కార్యక్రమ నిర్వహణ గురించి తెలుసుకున్నారు. స్వల్ప వ్యవధిలోనే విశేష అభివృద్ధికి కృషి చేస్తున్న జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి గుగులోతు అశోక్ కుమార్ ను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో టూరిజం డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ సూపరింటెండెంట్ మహ్మద్ నయిమ్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్, ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు బి. కైలాస్ యాదవ్, తోట శ్యాం ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ కోచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

## నిక్కచ్చిగా విచారణ చేపట్టాలి



**ఖానాపూర్ జూన్ 28 (జనంసాక్షి)**ఇటీవల ఖానాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో జరిగిన అవినీతి ఆరోపణల పై చేస్తున్న విచారణ అధికారులు నిక్కచ్చిగా విచారణ చేపట్టాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా అధ్యక్షుడు నంది రామయ్య అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి విశ్రాంతి భవనములో ఆయన విలేకరులతో మాట్లాడారు. అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేసినప్పటికీ అధికార యంత్రాంగం సరైన పద్ధతిలో విచారణ చేయడం లేదని ఆయన ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దుర్గం నూతన్ కుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్, సిఐటియు అధ్యక్షురాలు పి.గంగామణి, అంగన్వాడి ఖానాపూర్ ప్రాజెక్టు అధ్యక్షురాలు విజయ, ఖానాపూర్ సెక్టార్ అధ్యక్షురాలు మునీంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు డాకూర్ తిరుపతి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగెల్లి నరసయ్య, తొడసం శంభు, అంగన్వాడీ టీచర్ రాణి, రాజన్నలు పాల్గొన్నారు.

## బీసీ గురుకులం ప్రిన్సిపాల్ గా

### ఓదెల మల్లయ్య



**వరంగల్ ప్రతినిధి: జూన్ 28 (జనం సాక్షి)** వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం గిర్నిబావిలోని మహాత్మ జ్యోతి బాపూలే బిసి గురుకుల పాఠశాల నూతన ప్రిన్సిపల్ గా ఓదెల మల్లయ్య శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో కమలాపురంలోని బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గా సేవలందించి గ్రేడ్ వన్ ప్రిన్సిపాల్ గా పదోన్నతి పొంది గిర్నిబావి జ్యోతి బా పూలే గురుకులానికి వచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కూరోజు దేవేందర్ ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుడి లక్ష్యం



**నల్లబెల్లి జూన్ 28 (జనం సాక్షి)** విద్యార్థులను తీర్చిది ద్దడమే ఉపాధ్యా యుడి లక్ష్యమని మేడపెల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల కాంప్లెక్స్ హెచ్ ఎం అంకం కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం మండలంలోని కొండాపూర్ పాఠశాలలో ప్రాథమిక తరగతి విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయుడు కందకట్ల నాగరాజు సుమారుగా రూ.10 వేల విలువగల నోట్ బుక్స్ లను అందజేశారు. ఈ కార్యక్రమానికి మేడేపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం కృష్ణమూర్తి, పి ఆర్ టి యు అసోసియేట్ అధ్యక్షుడు మల్లయ్య, పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య లభిస్తుందన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు కలగకుండా ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ తో పాటు భోజన సౌకర్యా లను ప్రభుత్వం కల్పించిందన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు ఉపాధ్యాయులు కృష్ణ, జ్యోతి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సిజనల్ వ్యాది పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నెరడిగొండ జూన్28(జనంసాక్షి)** డ్రైడే లోభాగంగా సిజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ రాజ్ వీర్ అన్నారు.మండల కేంద్రంలో శుక్రవారం రోజున ప్రతి ఇంటింటికి తిరిగి సీజనల్ వ్యాధిపట్ల అవగాహన కల్పిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి పాత కుండీలలో నీటినిల్వ ఉండకుండా చూసుకోవాలని,నీటి నిల్వల వలన దోమల లార్వాచే దోమలు అధికంగా పెరిగి వాటి వలన మలేరియా,డెంగ్యూ వంటి వ్యాధి బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని సీజనల్ వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తూ వ్యక్తి గత పరిశుభ్రతను పాటించాలని అన్నారు.జ్వర లక్షణాలు ఉన్నచో వెంటనే ప్రభుత్వఆస్పత్రిలోచూపించుకోవాలన్నారు.ఇట్టి కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఎంపీఓ లక్ష్మన్ సెక్రటరీ రాఘవులు తదితరులు పాల్గొన్నారు.



# అంబట్టిపల్లి పీహెచ్సీ ఆధ్వర్యంలో పెద్దంపేటలో డ్రై డే



**మహదేవపూర్ జూన్ 28 (జనం సాక్షి ).** మహదేవపూర్ మండలం అంబటిపల్లి పీహెచ్చీ డాక్టర్ పుణేం రామారావు ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దంపేట గ్రామంలోని కొందరికి విష జ్వరాలు ద్యేంగు రావడంతో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ డిఎం అండ్ హెచ్ ఓ మధుసూదన్ ఆదేశాల మేరకు పెద్దంపేట గ్రామంలోని ప్రజలు విషజ్వరాలబారిన పడకుండా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామంలోని రోగులను పరిశీలి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామారావు పెద్దంపేట గ్రామంలో వీధి వీధిన తిరుగుతూ తాగునీటి వసతుల సౌకర్యాన్ని పరిశీలించి వర్షాకాలం కాబట్టి కలుషిత నీటి ద్వారా దోమలు వ్యాప్తి చెందుతాయని కాశీ చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని దోమల వ్యాప్తిని అరికట్టే విధానంలో నిల్వ ఉంచిన నీటిలో దోమలు, లార్వాలు పెరగకుండా ప్రతి మంగళవారము శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు చేపట్టాలని తద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వైద్య సిబ్బంది గ్రామపంచాయతీ కార్యదర్శితో కలిసి గ్రామస్తులు సహకారంతో పాటుపడిన వస్తువులు వాడకం లేని డ్రమ్ములను పగిలిపోయిన కుండలు నిరుపయోగంగా ఉన్న నీటి తొట్లను పరిశీలించి వాటిలో నీరు నిల్వ లేకుండా చూడాలని ఇంటి పరిసరాల ప్రాంతాల్లో నీటి నిలువలు ఉండవద్దని పరిసరాల పరిశుభ్రత పాటించాలని దోమల ద్వారా వ్యాపించేది మలేరియా డెంగ్యూ జ్వరాలను పూర్తిస్థాయిలో అరికట్టాలని ప్రజలకు అవగాహన కల్పించారు. దోమ లార్వాలను నివారణ చేపట్టాలని డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా దోమల మందు ఏసియన్ పిచ్చికారి కార్యక్రమాన్ని అన్ని గృహాలలో చేపట్టడం జరిగిందని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ. ఏఎన్ఎం లు బూల్యా శ్రీలత ఆశాలు సమ్మక్క శ్రీలత పంచాయతీ కార్యదర్శి సృజన్ పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో దుక్కెటి ఎద్దు మృతి

## మృతి చెందిన ఎద్దు విలువ 60 వేలు

**వెంకటాపూర్(రామప్ప)జూన్28(జనం సాక్షి):**వెంకటాపూర్ మండలంలోని అడవి రంగాపూర్ గ్రామానికి చెందిన రైతు దామెర శేషమ్మ (పశువు) దుక్కటేద్దు విద్యుత్ షాక్ తో గురువారం రాత్రి మృతి చెందింది.తెలిసిన వివరాల ప్రకారం గురువారం మేతకు వెళ్లిన ఎద్దు రాకపోవడంతో శేషమ్మ తన కుమారుడు ఎద్దు కొరకు తిరగడంతో విద్యుత్ షాక్ గురై మృతి చెందినట్లు వారు తెలిపారు.మృతి చెందిన ఎద్దు విలువ 60 వేల ఉంటుందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు ,వెటర్నరీ అధికారులు వెళ్లి పంచనామా చేసినట్లు తెలిపారు.

# పత్తిలో 'అధిక సాంద్ర పద్ధతి' మేలు

## మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్.



**డోర్నకల్/కురవి,జూన్ 28,జనం సాక్షి న్యూస్:**రైతులు పత్తి పంటను అధిక సాంద్ర పద్ధతిలో సాగు చేస్తే పంట దిగుబడి పెరుగుతుందని కురవి మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్ అన్నారు. మహ బూబాబాద్ జిల్లా కురవి మండ లంలోని తట్టుపల్లి గ్రామంలో శుక్రవారం రైతు కుదురుపాక మల్ల య్య పత్తి పంటను పరిశీలించి, అధిక సాంద్ర పద్ధతి సాగు పై అవగాహన కల్పించారు. ఈ విధానానికి రైతు ఆర్సిహెచ్-929 బిజి-2 పత్తి రకాన్ని వేయడం జరిగింది. ఈ సాగు పద్ధతి ద్వారా ఎకరానికి 15 నుంచి 20 క్వింటాల దిగుబడి వస్తుందని రైతు ఆశించినట్టు ఏవో మంజు ఖాన్ తెలిపారు. అదేవిధంగా పత్తి పంటను అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేస్తే తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ పంట దిగుబడి సాధించే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఎకరా విస్తీర్ణంలో 3 నుంచి 4వేల విత్తనాలు మాత్రమే విత్తుతున్నామని రైతు చెప్పారు.ఇదే అధిక సాంద్ర పద్ధతిలో అయితే ఎకరాకు 25 వేల నుంచి 30 వేల వరకు విత్తనాలను విత్తుకునే అవకాశం ఉంటుందన్నారు. పంట 150 రోజుల్లో చేతికి వస్తుందన్నారు. ఈ పద్ధతి వల్ల గులాబీరంగు పురుగు ఉధృతి తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణా ధికారి రాజేశ్వరి,రైతులు కుదురుపాక కొల్లూరు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయం, కిచెన్ గార్డెన్స్ పై అవగాహన సదస్సు




**నూగూర్ వెంకటాపురం జూన్ 28(జనం సాక్షి ):-**ములుగు జిల్లా వెంకటా పురం మండలం కేంద్రంలో వెంకటాపురం పంచాయతీ పరిధిలో గల నాయకూలగూడెం గ్రామంలో సేంద్రీయ వ్యవ సాయం, మరియు కిచెన్ గార్డెన్స్ పై అవగాహన సదస్సు కాఫేడ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యం లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా ఎఈఓ శ్యామ్ సుందర్ పాల్గొని మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయంలో పంటల పెంపకానికి ఖరీదైన ఎరువులు పురుగుల మందులు వాడవలసిన అవసరం లేదు అదనపు ఖర్చు ఉండదని అన్నారు. రసాయన మరియు ఎరువులు వినియోగించే ఉత్పత్తులతో పోలిస్తే సేంద్రియ ఉత్పత్తులు మరింత పోషకమైనవి ఆరోగ్యానికి మంచివని తెలిపారు. ఇంటిలో కొంచం ఖాళీ స్థలం లో కూరగాయల మొక్కలు పెంచటం వలన స్వంతంగా పరిశుభ్రమైన వాతావరణంలో పండి%శీ%చడమే కాకుండా ఎంతో సమయం డబ్బు ఆదా అవుతుందని అన్నారు. అన్నిటికి మించి ఆరోగ్యం ఆత్మ సంతృప్తి కలుగుతుంది అని తెలియచేశారు. ఈ కార్యక్రమానికి వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి హనుమంత్,యానిమేటర్స్ ఇందిరా, ఉషారాణి ,పద్మ ,ప్రశాంత్ నరేష్ ,గ్రామస్తులు పాల్గొన్నారుఘ

# ప్రతి సోమవారం ప్రజావాణి లో దరఖాస్తుల స్వీకరణ

**మహదేవపూర్ జూన్ 28 (జనం సాక్షి)** భూపాల్ పల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు భూ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఉదయం 10:30 నుండి 1-00 గంట వరకు భూ సమస్యలకు సంబంధించిన సమస్యలను పరిష్కారం కోసం బాధితులు మహాదేవపూర్ తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకోవాలని తాసిల్దార్ ప్రహల్లాద్ రాథోడ్ తమ ప్రకటనలో తెలిపారు.

# నలుగురు కానిస్టేబుళ్లకు పదోన్నతి



**వరంగల్ ఈస్ట్, జూన్ 28 (జనం సాక్షి**వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న నలుగురు కానిస్టేబుళ్లు కుమారస్వామి, యాకాంబరం, రాంప్రసాద్, రాజేష్ లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గత రాత్రి ఉత్తర్వులు జారిచేశారు. ఈ సందర్భంగా పదోన్నతి పోందిన కానిస్టేబుళ్ళు శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలుసుకోగా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన కానిస్టేబుళ్ల భుజాలపై హెడ్ కానిస్టేబుల్ పట్టీలను అలంకరించి అభినందనలు తెలియజేశారు.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పదోన్నతితో పాటు బాధ్యతలు పెరుగుతాయని, నిరంతరం బాధితులకు న్యాయం అందించేందుకు కృషి చేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



**ఏటూరునాగారం,జూన్28 (జనంసాక్షి ).**విద్యా ర్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని, వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకో వాలని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారుశుక్రవారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా లతో కలిసి ఏటూరునాగారం ఆకులవారి ఘనపురం లోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ వసతి గృహం పరిశీలించి, విద్యార్థు లతో అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని, ఆహారం సరిగా ఉంటే విద్యార్థులు చదువు పై దృష్టి పెడతారని, వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను

## వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఆదేశించారు. విద్యార్థులు చదువు తో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్కిల్ డెవలప్మెంట్ తగతులపై ఆసక్తి కనబర్చాలని విద్యార్థులకు సూచించారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, జీవిత లక్ష్యాలను ఎంచుకోవాలని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. పౌష్టిక ఆహారం అందించడం లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, ఏటూరునాగారం ఏఎస్పీ మహేష్ బాబా గీతే, ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వసంతరావు, ఏ టి డబ్ల్యూ ఓ దేశిరం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అమ్మవారి ప్రసాదం ఎమ్మెల్యేకు అందించిన మోటం రవి



**నర్సంపేట జనం సాక్షి ( జూన్ 28)** హనుమకొండ లోని మన ప్రియతమ నాయకులు నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవ రెడ్డి ఇంటిలో మర్యాదపూర్వకంగా కలిసి పూరి జగన్నాథ్, కలకత్తా కాళీ మాత ప్రసాదాన్ని ఇవ్వడం జరిగింది, ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మోటం రవికుమార్ పదో వార్డ్ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి, డిష్ బాబా నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు, నాడెం నాగేశ్వర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శిలు ఉన్నారు.

## ఈనెల 30న గో ఆధార్ తో ఉత్పత్తులపై సదస్సు



**నర్సంపేట జూన్ 28 (జనం సాక్షి)**ఆదిగురు భారత సంఘం శ్రీ సత్య సాయిబాబా సేవా సమితి నర్సంపేట సంయుక్త ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం , గో ఆధారిత ఉత్పతులు సదస్సు ఈ నెల 30న నిర్వహిస్తున్నట్లు శాంతి సేన రైతు సంఘం గౌరవాధ్యక్షులు ఎర్ర జగన్ మోహన్ రెడ్డి తెలిపారు .నర్సంపేట పట్టణంలోని సత్యసాయి బాబా సేవా సమితి, నర్సంపేట ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ నందకిషోర్, ఏవీఎస్ గౌరవ అధ్యక్షులు మొండయ్య, మూలికా వైద్య నిపుణులు నాగభూషణం , సీనియర్ రైతు అవార్డు గ్రహీత కుడుముల వెంకట్ రెడ్డి, రంజాన్ రమేష్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని ఈ కార్యక్రమంలో వరి, మూలికలు, కూరగాయ విత్తనాలు, గో కృపామృతం ఉచితంగా పంపిణీ చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

# ప్రతి సోమవారం ప్రజా వాణి

## తహసీల్దార్ కార్యాలయం లో

**మల్హర్, జూన్ 28(జనంసాక్షి)** జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ ఆదేశాల తో భూపాలపల్లి జిల్లా లోని ప్రతి మండల పరిధిలో ప్రజావాణి కార్యక్రమమును ప్రతి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించవలసినదిగా అదేశించినారు. మల్హర్ రావు మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉ.10.30నిల నుంచి మధ్యాహ్నం 1.00 వరకు నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో మండల ప్రజలు తమ సమస్యల పై దరఖాస్తు చేసుకోవాలని కోరనైనది.

## ఖానాపూర్ సి డి పి వో ను తొలగించాలి



**పెంబి, జూన్ 28,జనంసాక్షి :**ఖానాపూర్ అవినీతి అధికారి ఐ సి డి యస్, సి డి పి వో సరితను వెంటనే తొలగించాలని మండల బి ఆర్ యస్ అధ్యక్షులు సల్ల నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ అవినీతి కి పాల్పడుతున్నా సి డి పి వో తొలగించక అధికారులు చోద్యం చూస్తున్నారని కొంతమంది రాజకీయ నాయకులతో అండదండలతో అవినీతి పాల్పడుతున్నా పై అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. వెంటనే పై అధికారులు,జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే ఆమె చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ గంగారెడ్డి, నాయకులు శంకర్, శ్రీనివాస్, మహేందర్, అడ్వాకెట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రొమ్ము క్యాన్సర్ ని ప్రాథమిక దశలోనే నిర్ధారించుకోవాలి

### సరైన సమయంలో వైద్యం తీసుకోవాలి

### మందమర్రి జిఎం మనోహర్

**రామకృష్ణాపూర్, జూన్ 28 (జనంసాక్షి) :** మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి లో ఆసుపత్రి ఏసిఎంఓ డాక్టర్ ఉషా అధ్యక్షతన బసవతారకం ఇండో అమెరికన్ హాస్పటల్ హైదారాబాద్ వారు బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మందమర్రి ఏరియా జీఏం మనోహర్, సేవా సమితి ప్రెసిడెంట్ సవిత మనోహర్ శుక్రవారం హాజరయ్యారు.ఈ సందర్భంగా జీఎం మనోహర్ మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా స్త్రీలలో సంభవించే క్యాన్సర్లలో అత్యంత సాధారణమైన క్యాన్సర్ అని తెలిపారు. సాధారణంగా మహిళలు ఏరియా ఆసుపత్రిలో సుమారు 100 మంది మహిళలు స్క్రీనింగ్ టెస్ట్ కు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు.రొమ్ము పరిసర ప్రాంతాలలో చిన్న చిన్న గడ్డలుగా ఉన్నపుడే జాగ్రత్త పడి వెంటనే వైద్యులను సంప్రదిస్తే రొమ్ము క్యాన్సర్ ను నివారించవచ్చు అని వైద్యులు చెబుతున్నారని అక్బర్ అలీ, సీఎం ఓ ఏ ఐ ప్రెసిడెంట్ ఎస్ రమేష్, బసవతారకం ఇండో అమెరికన్ వైద్యులు శ్రావణి, ఏరియా హాస్పిటల్ వైద్యులు , పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 100 పడకల ప్రభుత్వ అస్పత్రి నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘన్పూర్ , జూన్ 28 , (జనం సాక్షి) : నియోజకవర్గ కేంద్రంలో నిర్మించనున్న 100 పడకల ప్రభుత్వ అస్పత్రి నిర్మాణానికి ఆర్టీసీ కి సంబదించిన స్థలాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన విద్యా, వైద్యం అందుబాటులో ఉంచాలానే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో ప్రజలందరికి అందుబాటులో ఆర్టీసీకి చెందిన 4ఎకరాల స్థలం ఉంద ని, ఆ స్థలం ఏరియా అస్పత్రి నిర్మాణానికి అనువైన స్థలమని పేర్కొన్నారు. 2001లో ఆర్టీసీ డిపో ఏర్పాటు కోసం ప్రయివేట్ స్థలాన్ని కొనుగోలు చేసి ఆర్టీసీ సంస్థ అప్పగించడం జరిగిందని కానీ 23 సంవత్సరాలు గడి చిన ఆస్థలాన్ని ఆర్టీసీ వినియోగించుకోలేకపోయిందని తెలిపారు. నిరూపయోగంగా ఉన్న ఆ స్థలాన్ని వైద్య ఆరోగ్య శాఖ బదలాయిస్తే 100పడకల ఏరియా అస్పత్రి నిర్మాణానికి సరిగ్గా సరిపోతుందని తెలిపారు. దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వీలైనంత తొందరలో రాష్ట్ర ప్రభుత్వం ఆ స్థలాన్ని బదలాయించి అస్పత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు సరిపడా సబ్బందిని వెంటనే నియమించాలని కోరారు. అదే విధంగా మండలానికి ఒకటి చొప్పున అంతర్జాతీయ ప్రమాణాలతోకూడిన విద్యాలయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో విద్యా ప్రమాణల ను మెరుగు పరిచి ఉన్నతమైన, నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందే విధంగా అలాగే పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలు కల్పించి, విద్యార్థులకు, తల్లి దండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆర్డీవో డిఎస్ వెంకన్న,తాసిల్దార్ వెంకటేశ్వర్లు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కల్నల్ కందూరీకి ఘన సన్మానం




**వరంగల్ ఈస్ట్, జూన్ 28 (జనం సాక్షి)** లాల్ బహుదూర్ కళాశాల స్థానిక ఆర్మీ పదవ తెలంగాణ ఎన్సిసి బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ అజయ్ నంద కందూరి కాలేజ్ ఇంఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కే. రాజేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో . ఇండియన్ ఆర్మీలో కల్నల్ ఖందూరి ఈనెల 30వ తేదీన పదవీ విరమణ చెయు సందర్భంగా. కళాశాల ఎన్సిసి ఆర్మీకి చెందిన క్యాడేట్ ప్రిన్సిపల్ అధ్యక్షతన గౌరవ వందనం సమర్పించారు , దేశ రక్షణ కోసం ముందుకు రావాలని ఆర్మీలో ఎన్సిసి ద్వారా ప్రవేశం పొందడం చూలాభంమని, క్రమశిక్షణకు మారుపేరెన్సిస్ అని అలాంటి రోల్ మోడల్ కు ఎల్ బి కళాశాల ఒక హబ్బు లాంటిదని కల్నల్ అజయ్ నంద కందురి తెలిపారు నగరంలో అన్ని వసతులతో ఎన్సిసి కి వెన్నుదన్నుగా ఉంటుందని ప్రిన్సిపాల్ తో కొనియాడారు. యువత ఆర్మీలో స్థిరపడిన చాలా సులువమని క్రమశిక్షణతో శిక్షణ పొందితే భవిష్యత్తు ఎంతో గొప్పతనం ఉందని భారతదేశానికి సేవ చేసినందుకు జన్మ ధన్యమైందని ఆర్మీలో అధికారిగా పనిచేయడం అంటే పునర్జన్మ లో ఎంతో ఎంజాయ్ చేసుకుంటే దేశ రక్షణలో మా సేవలు ఎంతో గొప్ప సాహసవంతంగా చేశామని పూర్తి చేశారు. నూతన కమాండి అధికారి కల్నల్ సెంథిల్ రమాడురై కి స్వాగతం పలుకుతూ ఇద్దరినీ ఘనంగా సన్మానించారు కందూరి పదవి విరమణ 30 తారీకు జరగబోతున్న సందర్భంగా శాల్వా మేమంతో పుష్పగుచ్చంతో ఘనంగా సన్మానించారు ప్రిన్సిపల్ కార్యాలయంలో కే. డాక్టర్ రాజేందర్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ అధ్యక్షతన ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం సీనియర్ అండర్ ఆఫీసర్ ఏ. రాజ్ కుమార్, జూనియర్ అండర్ ఆఫీసర్ సంతోషి, జూనియర్ అండ్ ఆఫీసర్ కళ్యాణ్ కుమార్, జూనియర్ అండ్ ఆఫీసర్ వర్ష, క్వాటర్ మాస్టర్ సృజన, శృతి, భాగ్యలక్ష్మి, శివాని, విద్య, భాస్కర్, రజినీకాంత్, సాక్షీ, హసియ, మొదలగు వారు పాల్గొన్నారు.

## ఘనంగా తాతపూడి మేరీ లక్ష్మీమణి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం



**డోర్నకల్/కురవి, జూన్ 28జనం సాక్షి న్యూస్:** తాతపూడి మేరీ లక్ష్మీమణి సేవలు మరువలేని అని గత 24 సంవత్సరాలుగా ఎందర్నో అక్షరాస్యులుగా తీర్చిదిద్దారని ప్రధాన ఉపాధ్యాయురాలు తెలుకుంట్ల సునీత అన్నారు.కురవి మండలం బలపల గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు తాతపూడి మేరీ లక్ష్మీమణి ఈ నెల 30 నాడు ఉద్యోగ పదవి విరమణ చేస్తున్న సందర్భంగా శుక్రవారం ప్రధానోపాధ్యాయులు సునీత ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, కుటుంబ సభ్యులు ఓ మంచి పాటలతో అలరించారు. అదేవిధంగా పలువురు మాట్లాడుతూఈ నెలలో ఉద్యోగ పదవీ విరమణ చేస్తున్న తాతపూడి మేరీ లక్ష్మీమణి– సిబి డానియల్ చాలా కాలం పాటు వివిధ పాఠశాలలో పని చేస్తూ విద్యార్థులకు చేసిన సేవల గురించి కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగం చేసిన వారికి ఉద్యోగ విరణమ తప్పదని తెలిపారు. వచ్చిన అతిథులు శాలువ,పులమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చెరుకుపల్లి పద్మ, మండలంలోని వివిధ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కే జానయ్య, కే నరసింహారెడ్డి, కే ఉప్పలయ్య, రవికుమార్,చేవెళ్ల ఎంపీడీవో ప్రేమలత,పిఆర్టియూ కురవి మండల అధ్యక్షుడు సూరం భాస్కర్ రెడ్డి, మహబూబాబాద్ మండల అధ్యక్షుడు కాళ్లెం వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు జ్యోతి, మంజీరా, త్రివేణి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవి, మాడల్ స్కూల్లను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్పూర్, జూన్ 28, ( జనం సాక్షి ) :**మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ, మోడల్ స్కూల్లను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంట గదిని, తరగతి గదులను, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలోని వసతులపై విద్యార్థులను అడిగి తెలు సుకున్నారు. వంట గదిలోని బియ్యం, ఇతర సరుకు లను పరిశీలించిన ఎమ్మెల్యే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సంబంధిత వర్కర్లకు, ఉపా ధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన కనీస వసతులను వెంటనే ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, మోడ ల్ స్కూల్, కేజీబీవిలలో అన్ని రకాల సదుపాయాలు, ఉపాధ్యాయులు, విద్యా ప్రమాణాలు బాగుంటాయనే నమ్మకాన్ని తీసుకురావాలని, ఇటీవల కలెక్టర్ కార్యాల యంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని రకాల పాఠశా లల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, నోడల్ ఆఫీస ర్లు, స్పెషల్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించ డం జరిగిందన్నారు. నియోజకవర్గంలో విద్యా వ్యవస్థ ను పటిష్టం చెయడమే తన లక్ష్యంమని ఇందులో భాగంగానే పాఠశాలలను పర్యవేక్షించడం జరుగుతుం దని అన్నారు.నియోజకవర్గంలో ప్రజలదరికి అత్యున్న త ప్రమాణలతో కూడిన విద్యా, మరుగైన వైద్య సేవ లు అందించడానికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నా రు.అలాగే దేవాదుల ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గం లోని ప్రతీ ఎకరాకు సాగు నీరు, ప్రతీ గ్రామానికి త్రాగు నీరు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నానని అన్నా రు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట సంబంధిత అధికారులు ,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలి.. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**బ్యాంకర్లు నిర్దేశించిన రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో 2024-25 జిల్లా వార్షిక రుణ ప్రణాళికను శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఈ సందర్భంగా వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు ప్రాధాన్యతారంగాలకు కేటాయించిన లక్ష్యాలను సాధించాలని తెలిపారు. 2023-24 ఆర్థిక సవత్సరంలో జరిగిన ప్రగతిపై బ్యాంకర్లతో డిసిసి, డిఎల్ఆర్సి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన 2024-05 సంవత్సరంలో 2223.41 కోట్లు రుణ మంజూరుకు కమిటీ ఆమోదించిందని తెలిపారు. 12 రంగాలకు 1991.55 కోట్లు రుణాలు మంజూరు లక్ష్యం కాగా, 1453.32 కోట్లు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. పీఎం ఈజిపి లక్ష్యం 75యూనిట్లుకు 243.74 కోట్లు లక్ష్యం కాగా, 26 యూనిట్లకు 96.31 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 35354 మందికి 209.94కోట్లు ముద్ర రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. 2024-25 జిల్లా వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయించనున్న లక్ష్యం మేరకు వ్యవసాయం, చేపల పెంపకానికి, పామాయిల్ సాగు, స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు, మహిళ స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, అట్టి ప్రాధాన్యతను గుర్తించి, మహిళా సంఘాలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఎస్.హెచ్.జి మహిళా సంఘాలకు రుణాలు మంజూరుకు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. వీధి వ్యాపారులకు మొదటి విడతగా మంజూరు చేసిన 10, 20 వేలు చెల్లించిన 186 మందికి ఒక్కొక్కరికి 50 వేలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. మన జిల్లాను నీతి ఆయోగ్ యాస్పిరేషనల్ జిల్లాగా ప్రకటించిందని, అట్టి యాస్పి రేషన్ జిల్లాలో 50 కామన్ సర్వీస్ సెంటర్స్ ఏర్పాటు లక్ష్యం కాగా, 40 ఏర్పాటు చేశారని, మిగిలిన 10 ఏర్పాటు చేయాలని సూచించారు. కామన్ సర్వీస్ సెంటర్స్ ఏర్పాటుకు 1.20 కోట్లు సబ్సిడీ మంజూరు చేసినట్లు తెలిపారు. రేగొండ లో బ్యాంకు బ్రాంచ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందచేయాలని ఎల్డిఎం కు సూచించారు. జిల్లాలో చేపలు, డ్రాగేన్, పండ్ల తోటలు, గొర్రెలు పెంపకానికి మంచి అవకాశాలున్నాయని బ్యాంకర్లు ఇట్టి యూనిట్స్ ఏర్పాటుకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎల్డిఎం తిరుపతి, ఆర్బిఐ నోడల్ అధికారి ఆలీబాబా, నాబార్డు ఈజిఎం రవి, డిఆర్డిఓ నరేష్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, మత్స్యశాఖ అధికారి అవినాష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల క్షేమమే లక్ష్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో బాంబు స్క్వాడ్ బృందాల చే ముమ్మర తనిఖీలు

### ఆదివాసీ ప్రజలు, పెంపుడు జంతువులు, వన్యాప్రాణులు మృత్యువాత పడకుండా చర్యలు

### జిల్లా ఎస్పి డా.శబరిష్



**జూన్ 28, ( జనం సాక్షి )** ఏజెన్సీ గ్రామా లైన పామూ నురు, పెనుగొలు, చెలిమేల గ్రామాలలో బాంబు స్క్వాడ్ బృందాలు తనికీలు నిర్వహిస్తు న్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టులు తమ ఉనికిని చాటుకోవడం కోసం అసాంఘిక కార్యకలాపాలు జరపడ ం ఉద్దేశంగా మందు పాతరలు అమర్చు తు న్నారని తద్వారా ఆది వాసి ప్రజలు వన్యాప్రా ణులు ప్రాణాలు కోల్పోతున్నారని కాగా మందు పాతరలు అమర్చే అవకాశం ఉన్న అన్ని అనుమానిత ప్రాంతాలను బాంబు స్క్వాడ్ బృందాలచే విస్తృత తనిఖీలు చేస్తున్నామన్నారు.రానున్న రోజుల్లో ఈ తనిఖీలను మరింతగా పెంచి నిఘా వ్యవస్థను మరింతగా బలోపేతం చేస్తామని ఇప్పటికే సాంకేతిక పరికరాలైన డ్రోన్ వంటి వాటిని ఉపయోగించి నిరంతరం నిఘా ఉంచుతున్నామని మావోయిస్టు దుశ్చర్యలను తప్పక అడ్డుకుంటామని తమ స్వార్ధ ప్రయోజనాల కోసం అమాయక ఆదివాసీ ప్రజల ప్రాణాలు తీస్తున్న మావోయిస్టులను ధీటుగా ఎదుర్కొంటామని తెలియచేసారు.ప్రజలు అడవులలోకి వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ఎవరూ కూడా మావోయిస్టులకు సహకరించవద్దని గుర్తు తెలియని లేదా అనుమానిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించవలసిందిగా ఎస్పీ తెలియజేశారు.

# ఇసుక అక్రమ రవాణా కు చెక్

### పారదర్శకంగా నిబంధనల మేరకు ఇసుక తరలింపు

### ప్రతి రోజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహణ




**ఏటూరునాగారం,జూన్ 28(జనంసాక్షి).** ఇసుక అక్రమ రవాణా కు చెక్ పెట్టడం జరిగింది పూర్తి పారదర్శకంగా నిబంధనల మేరకు ఇసుక తరలింపు జరగనున్నది. ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేసే చర్యల్లో భాగంగా జిల్లా ఎస్ పి శబరి ఐపిఎస్ అదేశాలతో ఏటూరునాగారం సర్కిల్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఏటూరు నాగారం మండలంలో సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్ ఆకస్మిక డ్రైవ్ ను నిత్యం ప్రతిరోజు నిర్వహిస్తున్నామన్నారు.ఈ తనిఖీల్లో ఇసుక రవాణా చేయడానికి కావలసిన అనుమతులను పరిశీలించారు. ముఖ్యంగా వే బిల్స్ ను తనిఖీ జరుగుతుందన్నారు. ఇసుక అక్రమ రవాణా పై పోలీసులు కఠినంగా ప్రవర్తిస్తారని తెలియజేశారు.ఇసుక అక్రమ రవాణా పై విధించిన కేసుల వివరాలు...ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ లో 5 ఇసుక కేసులు, 5 లారీలు - 30.4 టన్నుల అదనపు ఇసుకను రవాణా, మంగపేట పోలీస్ స్టేషన్లో 8 ఇసుక కేసులు, 8 లారీలు - 69 టన్నుల అదనపు ఇసుకను రవాణా, ఇకముందు నుండి ఇసుక లారీ యజమానులు డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజా రక్షణ ధ్యేయంగా పోలీస్ శాఖ నిత్యం పనిచేస్తుందని ప్రజలు సహకరించాలని కోరారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### భైంసా పట్టణ సిఐ రాజారెడ్డి



**భైంసా జూన్ 28 జనం సాక్షి** నిర్మల్ జిల్లా,భైంసా పట్టణంలోని గురుకృపా ఒకేష నల్ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా"మాదకద్రవ్యాలు- యువతపై ప్రభావం"అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భైంసా పట్టణ సిఐ రాజారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు.అంతేకాకుండా ఎవరైనా మత్తు పదార్థాలను విక్రయించిన,వాటిని తీసుకున్న చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మాదకద్రవ్యాల వల్ల వినియోగం వల్ల కుటుంబాలు,సమాజం నాశనమయ్యే ప్రమాదం పొంచి ఉందని అన్నారు.కాబట్టి విద్యార్థులు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించి వారిలో చైతన్యం తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం ప్రముఖ ఛాతి వైద్య నిపుణులు డాక్టర్ ఎం.శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ బీడి,సిగరెట్టు, తంబాకు వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్,శారద ఎద్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు శ్రీమతి ముష్కం ప్రసన్నరాణి,కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్,కళాశాల అధ్యాపకులు సుభాష్,సత్యశీల, గోదావరి తదితరులు పాల్గొన్నారు.

## బహుమతులను ప్రధానం చేస్తున్న డా. నగేష్

**భైంసా జూన్ 28 జనం సాక్షి** నిర్మల్ జిల్లా,బైంసా, పట్టణంలో ఆర్టీసీ డిపోలో లక్షీ లక్ష్యం కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ సంస్థ ఆదాయం పెంచుకోవడం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి సాజీద్, రెండవ బహుమతి మణిదీప్లకు అందజేశారు. ఇందులో నాగేష్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, డిప్యూటీ సూపరింటెండ్ నజీరుద్దీన్, ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

# వారసంత తైబజార్ బహిరంగ వెళము



**నెరడిగొండ జూన్28(జనంసాక్షి)**తైబజార్ వేళములో గెలుపొందిన వారు గ్రామ పంచాయితీ వారు నిర్ణయించి ఇచ్చిన రేట్ల ప్రకారం రుసుములు వసూలు చేయాలని ఎంపీడీఓ రాజ్ వీర్ అన్నారు.శుక్రవారం రోజున మండల కేంద్రంలోని నెరడిగొండ గ్రామ పంచాయతీలో బహిరంగ వారసంత వెళము మండల అధికారుల సమక్షంలో నిర్వహించారు.వారసంత వేలంపాటలో చాలా మంది పాల్గొన్నారు.ఇట్టి వేలం పాటలో పట్టేపు ప్రకాష్ రూ.3లక్షల 61వేలు రూపాయలకి దక్కించుకున్నారు.వారిని సన్మానించి జీపీ నియమనిబంధనలు పాటించాలని అధికారులు సూచించారు.ఈ బహిరంగ వెళములో ఎంపీడీఓ రాజ్ వీర్ ఎంపీఓ లక్ష్మణ్ జీపీ సెక్రటరీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.